క్లుప్తంగా

బీజేపీ మున్సిపల్, మండల అధ్యక్షుల నియామకం


కడారి కల్పన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన కడారి కల్పనను బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలిగా నియమిస్తూ గురువారం బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

చౌటుప్పల్ మండల అధ్యక్షుడిగా అశోక్


అశోక్

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కై రంకొండ అశోక్‌ను బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఎన్నికల పరిశీలకుడు, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మోత్కూరు పట్టణ అధ్యక్షురాలిగా మంజుల, మండల అధ్యక్షుడిగా మధుసూదన్


చాడ మంజుల


మధుసూదన్

మోత్కూరు : బీజేపీ మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షురాలిగా చాడ మంజుల, మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన గూదె మధుసూదన్ మండల అధ్యక్షుడి గా నియమిస్తూ గురువారం బీజేపీ జిల్లా ఎన్నికల నియామక అధికారి నాగురావు నామాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రామన్నపేట అధ్యక్షుడిగా మధుకర్‌రెడ్డి


మధుకర్‌రెడ్డి

రామన్నపేట: మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బండ మధుకర్‌రెడ్డిని బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం బీజేపీ అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఎస్సీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటి పాముల శివకృష్ణ, ఉపాధ్యక్షుడు మండల వెంకన్నలకు కృతజ్ఞతలు తెలిపారు.

అడ్డగూడూరు అధ్యక్షుడిగా సైదులు


సైదులు

అడ్డగూడూరు : మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన ననుబోతు సైదులును బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పట్టణ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వనం వెంకటేశం, వంగూరి పాండు, మునుకుంట్ల చంద్రమౌళి, ప్రధానకార్యదర్శిగా గునిగంటి వెంకటేశం, కోశాధికారిగా మోటె రాజు, కార్యదర్శులుగా కుక్క కుమార్, బిజిలి కుమార్, పెండెం కైలాసం, ఏనుగు మల్లారెడ్డి, సామల రాజిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ, రుద్ర సూర్య ప్రకాశ్, తాటి నర్సింహ, కొండమడుగు భీమయ్య, సహాయ కార్యదర్శులుగా కడవేరు హనుమంతు, తడక వెంకటేశం, తంగెళ్ల మల్లేశ్, సయ్యద్ ఏజాస్, ఇటమోని పాండు, వేముల నరేశ్, జక్కి యాదగిరి, మద్ది గోవర్ధన్ రెడ్డి, సభ్యులుగా ధర్మేంద్ర, తాటి ప్రభాకర్, మస్నం ప్రసాద్, కూరపాటి వెంకటేశం, మూశం శ్రీనివాస్, మోడెం అశోక్, కప్పల జంగయ్య, బోడుగు యాదగిరి, కొమ్ము సందీప్, గర్దాస్ నరేశ్ ఎన్నికయ్యారు.

మెడికల్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భాస్కర్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి జెల్ల వెంకటేశం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీత భాస్కర్, ఉపాధ్యక్షులుగా కడవేరు వెంకటాద్రి, సూరెపల్లి బాలరాజు, ప్రధానకార్యదర్శిగా వేముల రాఘవేందర్, సహాయకార్యదర్శులుగా చిక్క మంగ, కలందాస్ గోవర్ధన్, కోశాధికారిగా ఏలే హరిశంకర్, గౌరవ అధ్యక్షుడిగా రుద్ర ధనుంజయ్య, గౌరవ సలహాదారులుగా చిలువేరు రాములు, వెంకటేశం, సభ్యులుగా ఆడెపు సిద్దులు, ఉపేందర్, యాదగిరి, నర్సింహారావు, కాముని మహేశ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కన్వీనర్ కాలువల బాలయ్య, రవీందర్‌రెడ్డి, విఠల్, లింగయ్య, సత్తిరెడ్డి, ప్రమోద్ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వసతులు కరువు

- రెండేళ్లుగా మూతపడిన మరుగుదొడ్లు
- అంతంత మాత్రంగానే మంచినీటి సౌకర్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


బీబీనగర్ రైల్వే స్టేషన్


తాళం వేసి ఉన్న మరుగుదొడ్లు

బీబీనగర్: బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో సమస్యలు తిష్ట వేశాయి. హైదరాబాద్‌కు అతి దగ్గరలో గల బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్, సాధారణ ప్యాసింజర్ రైళ్లతో కలిపి 10కి పైగా రైళ్లు ఈ స్టేషన్‌లో ఆగుతాయి. మండల కేంద్రంలో ఎయిమ్స్ ఉండడం, రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లోని పరిశ్రమల్లో ఉద్యోగాలు చేసేందుకు నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఈ స్టేషన్ గుండా రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్నప్పటికీ స్టేషన్‌లో కనీస వసతులు కల్పించడంపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. దీంతో స్టేషన్‌కు వచ్చి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మరుగుదొడ్లకు తాళాలు..

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం రెండు మరుగుదొడ్లను నిర్మించారు. కానీ మరుగుదొడ్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో రెండేళ్ల నుంచి మరుగుదొడ్లకు తాళాలు వేసి మూసివేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు మూత్ర విసర్జనకు వీలులేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళల బాధలు వర్ణనాతీతం. గత్యంతరం లేక కొంతమంది ప్రయాణికులు స్టేషన్ ప్లాట్‌ఫాం పక్కనే గార్డెన్ స్థలాల్లో మూత్ర విసర్జన చేస్తున్నారు.

నీటి సౌకర్యం లేక ఇబ్బందులు

రైల్వే స్టేషన్‌లో సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్‌లో ప్లాట్ ఫాంల పక్కనే నాలుగు చోట్ల మంచినీటి ట్యాప్‌లను ఏర్పాటు చేశారు. కానీ అక్కడ అపరిశుభ్రంగా ఉండడం ట్యాప్‌లు పాకురు పట్టి చేతులు కడుకునే పరిస్థితి లేకుండా ఉన్నాయి. వాటి చుట్టు పిచ్చి చెట్లు పెరగడంతో అవి ఉన్నా లేనట్టే మారాయి.. దీంతో వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయింది. కనీసం స్టేషన్‌లో టీ, మంచినీటి, కూల్‌డ్రిక్స్ స్నాక్స్ స్టాల్స్ కూడా లేని పరిస్థితి. స్టేషన్‌లో 1కిలో మీటర్ మేర ప్లాట్ ఫాం ఉండగా రెండు చోట్ల మాత్రమే విద్యుత్ లైట్లు ఉండడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని స మస్యలు వేధిస్తున్నా రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైల్వే అధికారులు స్పందించి స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

గొప్పలు చెప్పకోవడం మానుకోవాలి


మాట్లాడుతున్న జడల అమరేందర్

భువనగిరి : బీఆర్‌ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు నీరు విడుదల చేసి తామే ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం మానుకోవాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను, కాల్వల పనులను పూర్తి చేసి నీటిని తీసుకవస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అన్న కాంగ్రెస్ పార్టీ నేడు అదే ప్రాజెక్టు ద్వారా వస్తున్న నీటిని విడుదల చేస్తున్నారని విమర్శించారు. సమావేశంలో పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, మాజీ జెడ్పీటీసీ బీరు మల్ల య్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వెంకట్‌గౌడ్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, మల్లయ్య, నర్సిరెడ్డి, గోపాల్, శ్రీనివాస్, రాజశేఖర్, చౌదరి, సతీష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదు

భువనగిరి : కేటీఆర్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు లేదని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూదందాల ఐలయ్యగా మారాడని విమర్శించారు. కొలనుపాకలో 7.22 ఎకరాల భూమిని 154 మంది పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. భూదందాలు చేసే వ్యక్తి కేటీఆర్‌ను విమర్శించడం సిగ్గు చేటన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిన భూదందాలపై ఈడీ, సీబీఐలు కేసు పెట్టి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గంగుల శ్రీనివాస్, చోల్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, జంపాల దశరథ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ. 1.75 కోట్లతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 12లక్షలతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తపాసుపల్లి రిజర్వాయర్‌తో నిండిన వీర్ల చెరువు వద్ద, కొరటికల్ బిక్కేరు వాగు చెక్ డ్యామ్ వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం మొరిపిరాలల, సింగారంలో సీసీ, బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులు, నాయకులు

భువనగిరిటౌన్ : కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మాయ కృష్ణ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. జీఓ నంబర్ 60ను అమలు చేయడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పాలకులు మారినా కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని అవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఊదరి రామచందర్, సల్ల రాజయ్య, బట్టు కొండయ్య, రవి ఆడెపు వెంకటేష్, మల్లికార్జున, కొమ్ము వరమ్మ, శాంతమ్మ, ఉప్పు కుమారి, దేవరకొండ మంజుల, యాదమ్మ, జంగిటి నర్సమ్మ, సునీత, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

చౌటుప్పల్: నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ కాలనీలో ఎండీ జరీనా, చిన్నకొండూర్ రోడ్డులో ఎండీ మోయిన్ తమ తమ దుకాణాల్లో చైనా మాంజాను విక్రయిస్తున్నారన్న సమాచారంతో గురువారం తనిఖీలు నిర్వహించి మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బాలుడిని పనిలో పెట్టుకున్న వ్యక్తిపై..

భువనగిరిటౌన్ : బాలుడిని పనిలో పెట్టుకున్న ఓ గ్లాస్ దుకాణం యజమానిపై గురువారం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఏరియా ఆసుపత్రి సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు ఓ గ్లాస్ దుకాణంలో 16ఏళ్ల బాలుడి పని చేయిస్తుండడాన్ని గుర్తించారు. దీంతో దుకాణం యజమానిపై కేసు నమోదు చేసి బాలుడిని బాల సంరక్షణ కేంద్రానికి తరలించారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

భువనగిరి టౌన్: చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. భువనగిరి పట్టణ ఇన్‌స్పెక్టర్ కె. సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణానికి చెందిన టి. జగదీష్ తన ఇంటి సమీపంలోనే మరో ఇంటిని నిర్మిస్తున్నాడు. ఈ నెల 7వ తేదీన ఉదయం ఇంటి నిర్మాణ పనులను పరిశీలించేందుకు జగదీష్ కుటుంబ సభ్యులు వెళ్లి రాత్రి తిరిగి వచ్చారు. వారు వచ్చేసరికి ఇంటి తలుపు గొళ్లెం ధ్వంసమై ఉండటం, లోపలి నుంచి శబ్దాలు వస్తుండటంతో తలుపులు మూసివేసి బిగ్గరగా కేకలు వేశారు. దీంతో లోపలి నుంచి ఒకరు, బయట కాపలాగా ఉన్న మరో వ్యక్తి జగదీష్ కుటుంబ సభ్యులను నెట్టివేసి పరుగులు తీశారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ తప్పించుకున్నారు. రూ.3లక్షల విలువైన నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.10,500 నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం భువనగిరి బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమరగిరి యాకుబ్, యాదగిరిగుట్టకు చెందిన ఆలకుంట్ల మునిస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తాళం వేసి ఉన్న ఇళ్లు, ఆలయాల్లో చోరీలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. జగదీష్ ఇంట్లో కూడా వీరిద్దరే దొంగతనం చేసినట్లు పోలీసులు నిర్ధారించుకుని కేసు నమోదు చేశారు. మునిస్వామిపై యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో 8 కేసులు, యాకూబ్‌పై సూర్యాపేట పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వారి నుంచి రూ.3.10 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకున్న పోలీసులను భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ కె. రాహుల్‌రెడ్డి అభినందించారు. సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి


వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు, అధ్యాపకులు

యాదగిరిగుట్ట: స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరవింద్ అన్నారు. యాదగిరిగుట్టలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అంతకు ముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ జాయింట్ సెక్రటరీ కార్తీక్, ప్రి న్సిపల్ మంజుల, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ


చౌటుప్పల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు, నాయకులు


భువనగిరి యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, యూటీఎఫ్ నాయకులు

చౌటుప్పల్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను గురువారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ , గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కేవీబీ.కృష్ణారావు, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు చైతన్యరెడ్డి, ముటుకుల్లోజు నీరజ, రాజశేఖర్‌రెడ్డి, పవన్, కె.అయిలమ్మ, శోభారాణి, జయశ్రీ, ఝున్సీరాణి, భవాని, నవనీత, సువర్ణలక్ష్మి, కీర్తన, పద్మ, శాలిని, అనూష, రమాదేవి పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

భువనగిరి : పట్టణ కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో గురువారం టీఎస్‌యూటీఎఫ్ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జీవీ రమణ, శ్రీదేవి, సంఘం మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి మల్లేశం, సీనియర్ నాయకులు వెంకటేశం, హనుమాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీని గురువారం మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్, ఎస్.అనిల్‌కుమార్, బాస రాజు యాదగిరి, మంకాల కుమారస్వామి, త్రివేణి ప్రసాద్, నీలం శేఖర్, మధుబాబు, రేవతి, మంజుల, వెంకటయ్య, శేషాచారి, పిచ్చిరెడ్డి, మట్టారెడ్డి, ఆనందరావు, ఘనీరాం, ఖురేషి పాల్గొన్నారు.

తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

యాదగిరిగుట్ట: తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్, హ్యాండ్ బుక్‌ను గురువారం తెలంగాణ పవర్ డిప్లమా ట్రస్ట్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బీసీ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు ఆర్ ఆర్ గోవర్ధన్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ అధ్యక్ష, కార్యదర్శులు టి.మనోరంజన్‌రెడ్డి, ఎండీ తాజుద్దీన్ బాబా, ఎం.ఇంద్రసేనారెడ్డి, సుబ్రహ్మణ్యేశ్వర రావు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలపతిరావు, నరేందర్, ఉపాధ్యక్షులు, శ్రీనివాసులు, డైరీ కమిటీ చైర్మన్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిట్టా విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల


విగ్రహావిష్కరణ కరప్రతాన్ని విడుదల చేస్తున్న జిట్టా అభిమానులు, నాయకులు

వలిగొండ : భువనగిరిలో ఏర్పాటు చేసిన జిట్టా బాలకృష్ణా రెడ్డి విగ్రహావిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు సత్యనారాయణ, సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, సాయిని యాదగిరి, రవీందర్, పబ్బు సురేందర్, రవూఫ్, నరసింహ, రమేష్, సత్తయ్య, మచ్చగిరి, స్వామి, యాదగిరి, రవి,శెట్టయ్య , నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిలో ఈ నెల 12న నిర్వహించనున్న మలిదశ ఉద్యమనాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం జంగయ్య, మైసగోని వెంకటేశ్, ముద్దం సత్యం, బాలెం రామకృష్ణ, చేరాల నిఖిల్, బాలమైసి నవీన్‌కుమార్, కుమార్, చందు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

భువనగిరి : భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణగిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి మురళీకృష్ణ, గోపి కృష్ణ తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు పది రోజుల పాటు స్వర్ణగిరి క్షేత్రంలో ఉత్తర ద్వారం ద్వార దర్శనాలు ఉంటాయని తెలిపారు. ఈ నెల 13న ఆలయంలో చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వెటర్లు పంపిణీ


స్వెటర్లు పంపిణీ చేస్తున్న లక్ష్మీనారాయణ

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం డాక్టర్ లక్ష్మీనారాయణ స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచి లలిత, గ్రామ మాజీ సర్పంచ్ తంగళ్లపల్లి కల్పన, ప్రధానోపాధ్యాయులు సుభద్ర పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా షేక్ జయంతి


ఫాతిమా షేక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముస్లిం జేఏసీ ప్రతినిధులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో గురువారం భారతీయ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : భారతీయ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయమని ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎండీ ఖుర్షీద్ పాషా అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని గెస్ట్‌హౌజ్‌లో ఫాతిమా షేక్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, మామిడాల బిక్షపతి, ఎం.ఎ.ఇక్బాల్, షబ్బీర్, అడివయ్య, ఆనంద్, ఫక్రుద్దీన్, ఆలీమొద్దీన్, జమాల్, పరుశరాములు, వెంకటేష్, సిద్దులు, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అండ్ రెస్టారెంట్‌లో చోరీ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణ పరిధిలో గల బార్ అండ్ రెస్టారెంట్‌లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు లోపలికి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ పరిధిలో ఉన్న యాదాద్రి బార్ అండ్ రెస్టారెంట్ లోకి బుధవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి కౌంటర్‌లోని రూ.11 వేలతో పాటు.. రూ.10వేల విలువ కలిగిన మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. బార్ యజమాని పల్లె నర్సింహ ఉదయం బార్ తెరవగా బార్‌లో దొంగతనం జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ తెలియజేశారు.

న్యాయం చేయాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న మృతురాలి బంధువులు

రామన్నపేట : అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్న రాపోలు రమ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆమె బంధువులు గురువారం సాయంత్రం చిట్యాల-భువనగిరిరోడ్డుపై రాస్తారోకో చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేస్తామని సీఐ ఎస్.వెంకటేశ్వర్లు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ట్రాక్టర్‌లోని విద్యుత్ స్తంభం ఢీకొని గాయాలు

మోటకొండూర్: ట్రాక్టర్‌పై విద్యుత్ స్తంభం తీసుకెళ్తుండగా.. బైక్‌పై వస్తున్న తండ్రి, కొడుకుకు తగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఈ టన మోటకొండూర్ మండల కేంద్రంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన మల్ల నవీన్, అతడి కుమారుడు తనీష్ రాయికుంటపల్లి సమీపంలోని తమ వ్యవసాయ పొలానికి వెళ్లి బైక్ తిరిగి వస్తుండగా.. అదే దారిలో కరెంట్ స్తంభాన్ని ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న ఒక్కసారిగా బ్రేకు వేశాడు. దీంతో వెనుక నుంచి వస్తున్న తండ్రి, కొడుకులు ట్రాక్టర్‌లోని కరెంట్ స్తంభానికి తగిలి రోడ్డుపై పడిపోయారు. నవీన్ తలకు స్తంభం తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వారిని భువనగిరి ఏరియా ఆస్పత్రికి అక్కడ నుంచి హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లారు. నవీన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. తనీష్‌ను జనగామలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణమైన కరెంట్ కాంట్రాక్టర్, ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నవీన్ భార్య సంధ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

సంక్షిప్త సమాచారం

క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

చౌటుప్పల్ : క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. పట్టణ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పాలకూర్ల శివయ్య స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ స్థిర విద్యుత్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త బడుగు శ్రీరాములు, ఫౌండేషన్ చైర్మన్ పాలకూర్ల మురళి, బాలికల సాధికారిత అధికారి రాధ, భవానీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు , ప్రధానోపాధ్యాయురాలు రాధిక, మధు, వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

యాదగిరిగుట్ట రూరల్: పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీఓ సలీం అన్నారు. గురువారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఆయన పర్యటించారు ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నరేష్ , కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

వలిగొండ : మండల కేంద్రంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నర్సింహ స్వామి కార్ డ్రైవర్ యూనియన్ సభ్యులకు గురువారం స్కిడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు చామంతి, గౌర్ర సంతోష, కార్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు కొక్కల సత్తయ్య, సభ్యులు గుండు వెంకటేష్, గంగారం రమేష్, కూర వెంకటేష్, మైలారం నర్సింహ, ఎండీ ముబీన్, తోట రాములు, కనకబోయిన రఘుపతి, మైసోళ్ల వెంకటేశం, పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు, బాబు, స్వామి, శంకర్, సలీం, జయమ్మ, శారద, స్వామి పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

రాజాపేట : ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు జెన్న సిద్దులు అన్నారు. రైతులకు ఇచ్చి హామీలు అమలు చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, దాచపల్లి శ్రీను, చంద్రం, బీరయ్య, మార్క శివ, కాసోజు సంపత్, శ్రీహరి, సిద్దేశ్వర్ ఉన్నారు.

మహాగర్జన జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మాదిగల మహాగర్జనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మహాగర్జనకు సంబంధించిన కరప్రతాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూషి మహేశ్, బైరపాక నాగరాజు, నర్సింహ, పెద్దల ముత్యాలు, మీసాల బాలయ్య, కరగల్ల బాల్‌నర్సింహ, గుర్రు బాలయ్య, సోమయ్య పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపిక

బీబీనగర్: జాతీయ స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు మండల కేంద్రంలోని మాంటిస్సోరీ ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రతన్ సింగ్, భరత్ అండర్ 30, 66 కేజీల విభాగంలో ఎంపికైనట్లు జూడో కోచ్ పర్వేజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేది నుంచి 24వ తేదీ వరకు మహారాష్ట్రలోని పూణెలో జరుగనున్న పోటీల్లో పాల్గొనన్నుట్లు పేర్కొన్నారు.

వరి సాగు పద్ధతులపై అవగాహన

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెంలోని సమ్మెట మల్లయ్య వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం ఏడీఏ పద్మావతి పరిశీలించారు. వరి సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అంతకుముందు ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఆమె వెంట ఏఓ పాండు రంగాచారి, ఏఈఓలు అక్షర, దయాకర్ ఉన్నారు.